నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 22-10-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 74 పేజీలు:4 వెల: రూ.1/-

అమరుల స్ఫూర్తితో.. మిగతా వారూ పనిచేయాలన్న సీఎం కేసీఆర్

హైదరాబాద్ , అక్టోబర్ 21:శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరులను ఎన్నటికీ మరువరాదని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆయన నివాళులర్పించారు. వారి సేవలను స్మరించుకున్నారు. అమరులైన పోలీసుల స్ఫూర్తితో మిగతా వారంతా విధి నిర్వహణలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని కేసీఆర్ చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకుని నివాళులర్పించారు. హైదరాబాద్ లో హోం మంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డి నివాళులర్పించారు. పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని మహమూద్ అలీ అన్నారు.

సర్కార్ చొరవతో పోలీస్ శాఖ పటిష్ఠమైందని డీజీపీ మహేందర్ రెడ్డి కొనియాడారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. కరోనా మహమ్మారి సమయంలో పోలీసుల సేవలు మరువలేనివన్నారు. గంజాయి, గుట్కా లేకుండా చేస్తామని, అదేవిధంగా నేర రహిత తెలంగాణగా రాష్ట్రాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఎఐఐఎమ్ఎస్ న్యూ ఢిల్లీ లోని ఝజ్జర్ కేంపస్‌లో నేషనల్ కేన్సర్ ఇన్స్టిట్యూట్‌లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ విశ్రామ్ సదన్‌ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:ఎఐఐఎమ్ఎస్ న్యూ ఢిల్లీ లోని ఝజ్జర్ కేంపస్ లో గల నేషనల్ కేన్సర్ ఇన్స్ టిట్యూట్ లో నిర్మించిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్ విశ్రామ్ సదన్ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు న భారతదేశం 100 కోట్ల వ టీకా డోజు ను అధిగమించినందువల్ల ఇది ఒక చరిత్రాత్మకమైనటువంటి రోజు అని వ్యాఖ్యానించారు. 100 సంవత్సరాల కాలం లో తలెత్తిన అతి పెద్దదైన మహమ్మారి కి ఎదురొడ్డి నిలవడం కోసం ప్రస్తుతం దేశం దగ్గర 100 కోట్ల టీకా డోజు ల తాలూకు ఒక బలమైన రక్షా కవచం ఉందని ఆయన అన్నారు. ఈ కార్య సాధన తాలూకు ఖ్యాతి భారతదేశం తో పాటు భారతదేశం లోని పౌరులదని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

ప్రధాన మంత్రి దేశం లోని టీకా మందు తయారీ కంపెనీలన్నిటికి, టీకా మందు రవాణా లో పాలుపంచుకొన్న శ్రామికుల కు, టీకా మందు ను అభివృద్ధి పరచడం లో నిమగ్నం అయిన ఆరోగ్య రంగ వృత్తి నిపుణుల కు తన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు.

కేన్సర్ చికిత్స కోసం ఎఐఐఎమ్ఎస్ ఝజ్జర్ కు విచ్చేసే రోగుల కు ప్రస్తుతం ఒక గొప్ప సదుపాయం అందుబాటు లోకి వచ్చిందని ప్రధాన మంత్రి తెలిపారు. నేషనల్ కేన్సర్ ఇన్స్ టిట్యూట్ లో నిర్మాణం జరిగిన ఈ విశ్రామ్ సదన్ రోగుల కు, వారి బంధువుల కు ఇక్కట్ల ను తగ్గిస్తుంది అని ఆయన అన్నారు.

ఈ విశ్రామ్ సదన్ ను నిర్మించినందుకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ను, దీని కోసం భూమి ని, విద్యుత్తు ను, నీటి ని కూడా సమకూర్చిన ఎఐఐఎమ్ఎస్ ఝజ్జర్ ను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఈ సేవ ను అందించినందుకు ఎఐఐఎమ్ఎస్ యాజమాన్యాని కి మరియు సుధా మూర్తి జట్టు కు ఆయన తన కృతజ్ఞత ను వ్యక్తం చేశారు.

భారతదేశం లోని కార్పొరేట్ రంగం, ప్రైవేటు రంగం, ఇంకా సామాజిక సంస్థలు దేశం లో ఆరోగ్య సేవల ను పటిష్ఠ పరచడం కోసం వాటి వాటి తోడ్పాటుల ను అందిస్తూ వస్తున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ఆయుష్మాన్ భారత్–పిఎమ్ జెఎవై ను దీనికి ఒక ఘనమైన ఉదాహరణ గా ఆయన ప్రస్తావించారు.

ఒక రోగి కి ఎప్పుడైతే ఆయుష్మాన్ భారత్ పథకం లో భాగం గా చికిత్స ఉచితంగా అందుతుందో, అప్పుడు ఆ రోగి సేవ కు సంబంధించినటువంటి కార్యం పూర్తి అవుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సేవ భావం కారణం గానే ప్రభుత్వం దాదాపు గా 400 కేన్సర్ ఔషధాల ధరల ను తగ్గించడం కోసం చర్యలు తీసుకొందని ప్రధాన మంత్రి అన్నారు.

ఇంటర్ పరీక్షలపై మంత్రి సబిత టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్ , అక్టోబర్ 21:: ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ఈ నెల 25 నుంచి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా ఇంటర్ విద్యాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ, ఇంటర్ బోర్డు కమిషనర్ ఒమర్ జలీల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరీక్షల నేపథ్యంలో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు అక్టోబర్ 25 నుంచి నవంబర్ 2 వరకు జరగనున్నాయి. గతంలో పరీక్షలు లేకుండా ప్రమోట్ అయిన విద్యార్థులు ఇప్పుడు రాత పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటర్ బోర్డు ఇప్పటికే విడుదల చేసింది. హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్ బిఐఎతివ.ఇ ణణ.ణనీల.తిని నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సిలబలో ప్రభుత్వం ఇప్పటికే 30 శాతం కోత విధించింది. దీంతో 70 శాతం సిలబస్‌తోనే పరీక్షలు జరుగుతాయి.

అపోహ వీడి అందరూ టీకా వేసుకోవాలి : గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ , అక్టోబర్ 21: దేశంలో వంద కోట్ల టీకాల పంపిణీ పూర్తి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ప్రత్యేక సందేశం ఇచ్చారు. అపోహ వీడి అందరూ టీకా వేసుకోవాలని గవర్నర్ కోరారు. ప్రత్యేక సందేశం ఇచ్చిన సందర్భంగా గవర్నర్ తెలుగులో అనర్గళంగా మాట్లాడారు.

గవర్నర్ ప్రత్యేక సందేశం..

ఇవాళ్టి వరకు భారతదేశంలో వంద కోట్ల కొవిడ్ టీకాలను ప్రజలకు ఇచ్చిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి, వైద్య సిబ్బందికి నా నమస్కారాలు. ఈ ఏడాది జనవరి 16న ప్రారంభమైన టీకా పంపిణీ.. నేటి వరకు వంద కోట్ల డోసుల పంపిణీకి చేరుకోవడం సంతోషంగా, గర్వకారణంగా ఉంది. మనం టీకాను ఉత్పత్తి చేయడమే కాకుండా, ఆ టీకాను ప్రజలకు ఇవ్వడంలో ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శంగా నిలిచాం. నేడు భారత్ ప్రపంచ దేశాలకు కొవిడ్ టీకాను అందించే స్థాయికి చేరింది. మన వాడ, మన గ్రామం, మన పట్టణంలో ప్రతి ఒక్కరూ కొవిడ్ టీకా తీసుకోవాలి. కొవిడ్ టీకా తీసుకున్న తర్వాత కూడా జనాలు భౌతిక దూరం పాటించాలి. మాస్కు ఎల్లప్పుడూ ధరిస్తూ, చేతులు తరుచుగా శుభ్రంగా కడుక్కోవాలి. కొవిడ్ నియంత్రణ చర్యల్లో పాల్గొన్న డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. కొవిడ్ టీకాను ఉత్పత్తి చేసిన శాస్త్రవేత్తలకు గవర్నర్ సెల్యూట్.

ఈఎస్ఐ ఆస్పత్రిని సందర్శించిన గవర్నర్

దేశంలో వంద కోట్ల టీకాల పంపిణీ పూర్తి సందర్భంగా సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దేశంలో ఉత్పత్తి చేసిన టీకా తీసుకున్నందుకు గర్విస్తున్నానని తెలిపారు. విదేశాలకు దేశీయంగా ఉత్పత్తి చేసిన టీకాలు ఎగుమతి చేశాం. దేశ వ్యాప్తంగా వంద కోట్ల మంది టీకా తీసుకున్నారు. అపోహ వీడి అందరూ టీకా వేసుకోవాలి. ఐసీయూలో చేరిన వారిలో ఎక్కువ మంది టీకా తీసుకోని వారేనని తెలిపారు. 2 నుంచి 18 ఏండ్ల వయసు పిల్లలకు కూడా టీకా రానుంది అని గవర్నర్ తెలిపారు.

గిరిజన విద్యా సంస్థల పునఃప్రారంభానికి సర్వం సిద్ధం

హైదరాబాద్ , అక్టోబర్ 21:కొవిడ్ –19 నేపథ్యంలో గురుకులాలు, హాస్టళ్లు ప్రారంభించుకునేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురుకులాలు, హాస్టళ్లు ప్రత్యక్ష పద్ధతిలో పున: ప్రారంభించాలని, ఇందుకు సర్వం సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యాసంస్థల పునఃప్రారంభంపై గిరిజన శాఖ అధికారులతో మంత్రి గురువారం దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కొవిడ్ వల్ల పాఠశాలలు మూతపడడంతో చాలా మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడ్డారన్నారు. గురుకులాల్లో చేరడానికి చాలా డిమాండ్ ఉందని చెప్పారు. విద్యా సంస్థలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థులందరినీ చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలని చెప్పారు.

గిరిదర్శిని కార్యక్రమంలో భాగంగా గిరిజన తండాలు, గూడాలలో ఉండే గిరిజనుల ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల నమోదు చేపట్టాలన్నారు. తల్లిదండ్రులకు, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి సెప్టెంబర్లో పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలన్నారు. గిరిదర్శిని కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని, విద్యార్థుల భవిష్యత్ కోసం అంకితభావంతో కృషి చేయాలని కోరారు.

గ్రామాల్లో ఉన్న అంగన్ వాడీ ఉద్యోగుల సేవలను ఇందుకోసం వినియోగించుకోవాలని, గ్రామాల్లోని ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా అంగన్వాడీలతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు కల్పించి, అన్ని మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు.

పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలకు, కాస్మొటిక్స్ కొరత లేకుండా గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్(జీసీసీ) ద్వారా సమన్వయం చేయాలన్నారు. విద్యా సంస్థల్లో చేరిన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, అత్యవసర సేవల కోసం 24 గంటల పాటు నడిచే విధంగా హెల్త్ కమాండ్ సెంటర్ ను నిర్వహించాలన్నారు.

శానిటైజేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు కావల్సిన పాఠ్యపుస్తకాలన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గిరిజన గురుకులాల కార్యదర్శి రోనాల్డ్ రాన్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సర్వేశ్వర్ రెడ్డి, నవీన్ నికోలస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: దేశంలో వ్యాక్సిన్ డోసుల పంపిణీ వంద కోట్ల మార్క్ దాటిన నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కేంద్రాన్ని మోదీ పరిశీలించారు. హెల్త్ కేర్ వర్కర్స్‌తో పాటు ఓ దివ్యాంగురాలితో మోదీ మాట్లాడారు. ప్రధాని మోదీ ఆస్పత్రి అంతా కలియతిరుగుతూ సెక్యూరిటీ గార్డ్స్‌ను ఆప్యాయంగా పలుకరించారు. ఆస్పత్రి సిబ్బందికి ప్రధాని మోదీ విజయ సంకేతం ఇచ్చారు.

దేశవ్యాప్తంగా వంద కోట్ల కోవిడ్ టీకా డోసులను పంపిణీ చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఇండియా చరిత్ర సృష్టించినట్లు ఆయన తన ట్విట్టర్ అకౌంట్‌లో పేర్కొన్నారు. భారతీయ సైన్సు, వ్యాపారంతో పాటు 130 కోట్ల మంది భారతీయుల స్ఫూర్తికి ఇది సాక్ష్యమని ఆయన అన్నారు. వ్యాక్సినేషన్‌లో వంద కోట్లు దాటిన నేపథ్యంలో దేశ ప్రజలకు ఆయన కంగ్రాట్స్ తెలిపారు. ఈ అద్భుతమైన ఘనత సాధన కోసం కృషి చేసిన డాక్టర్లు, నర్సులు, అందరికీ ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

పోలీసుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత : హోంమంత్రి మహమూద్ అలీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: నగరంలోని గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డి, నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. పోలీసు కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటున్నామని తెలిపారు. కరోనా సమయంలో 62 మంది పోలీసులు మరణించారు. ఏడేండ్లలో ఎలాంటి మత ఘర్షణలు లేకుండా చేశామన్నారు. బోనాలు, రంజాన్‌ను ప్రశాంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. పోలీసు అమరవీరులకు ప్రభుత్వం తరపున శ్రద్ధాంజలి ఘటించామని హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు.

నవంబర్ 16 నుంచి 'ఇండియాజాయ్'.. తెలంగాణ ప్రభుత్వం మద్దతు

హైదరాబాద్ , అక్టోబర్ 21:ఆసియాలో అతిపెద్ద డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్ ఇండియాజాయ్‌కు తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. నవంబర్ 16 నుంచి 19 వరకు వర్చువల్‌గా ఇది జరుగనున్నది. ఎస్‌స్పోర్ట్స్, స్కిల్ గేమింగ్ ప్లాట్‌ఫాం మొబైల్ ప్రీమియర్ లీగ్ (ఓఖఒ), ఇండియాజాయ్ 2021కు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నది. ఈ వార్షిక ఈవెంట్‌ను తెలంగాణ వర్చువల్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (ఒఎంఉం) నిర్వహిస్తున్నది.

డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్ నాల్గవ ఎడిషన్.. వ్యాపారాలు, వ్యాపార నాయకులు, కంటెంట్ సృష్టికర్తలు, గేమింగ్, యానిమేషన్, డిజిటల్ మీడియా, వినోద రంగాలలోని నిపుణులను ఒకచోట చేర్చుతుంది. ఎఆచీ, ఖుపల్స్, ఇన్‌ఫ్లుయెన్సర్ కాన్ఫరెన్స్, దేశిటూన్స్ వంటివి ఇందులో మిళితమై ఉంటాయి.

డిజిటల్ ఇండస్ట్రీలో ముఖ్య కేంద్రం హైదరాబాద్: కేటీఆర్

గత మూడు ఎడిషన్లలో ఆసియాలో ఎంఉఅ రంగాన్ని పెంచడంలో ఇండియాజాయ్ గణీయమైన పాత్ర పోషించిందని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. గ్లోబల్ డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో ఒక ముఖ్యమైన కేంద్రంగా హైదరాబాద్ నగరానికి వెలుగునివ్వడానికి ఇది సహాయపడిందని చెప్పారు. 2023 నాటికి మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం సమ్మేళన వార్షిక వృద్ధి రేటు (అంఉ ఖీ) 13.7 శాతానికి పెరిగి రూ.2.23 ట్రిలియన్ డాలర్లకు (30.6 బిలియన్ డాలర్లు) చేరుకుంటుందని అంచనా వేశారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, స్వీకరణ, అనుసరణను ప్రోత్సహించడానికి అవసరమయ్యే కొత్త డిజిటల్ వినోద విప్లవాన్ని ఉపయోగించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. విజయానికి దోహదపడే అగ్రగామి సాంకేతికతను ప్రోత్సహించడానికి బలమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుతోపాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. యానిమేషన్, ఎఆచీ, ఖుు, గేమింగ్‌తో కూడిన ఇండియాజాయ్ వంటి గ్లోబల్ స్కేల్ ఈవెంట్స్, ఇమేజ్ టవర్స్ వంటి ఈ చర్యలు దేశంతోపాటు హైదరాబాద్‌లో ఈ రంగం వృద్ధిని ప్రోత్సహించాయని వివరించారు. ప్రపంచం ప్రతి ఏటా ఎదురుచూసే ఈవెంట్‌గా ఇండియాజాయ్‌ని తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు.

డిజిటల్ రంగం ప్రోత్సాహానికి తెలంగాణ కీలక పాత్ర: జయేశ్ రంజన్

సృజనాత్మక టెక్, డిజిటల్ రంగంలో (ంఎఉఅ సెక్టార్) భారతదేశం ఇటీవల అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, వాణిజ్యం విభాగాల ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

2024 నాటికి ఈ రంగం వృద్ధి రూ.3 లక్షల కోట్లు (సుమారు 44 బిలియన్ డాలర్ల)కు చేరవచ్చని అంచనా వేశారు. ఈ రంగంలో అభివృద్ధికి కేంద్ర బిందువుగా హైదరాబాద్ ఉందని, ఈ వ్యవస్థను ప్రోత్సహించడంలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. 'ఇప్పుడు మేము వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఉన్నాం. ఇండియాజాయ్ వంటి మెగా ఈవెంట్‌కు మద్దతు కొనసాగించడం ద్వారా చాలా వ్యూహాత్మక విలువను కలిగి ఉన్నాం' అని ఆయన పేర్కొన్నారు.

అతిపెద్ద గేమింగ్ గమ్యస్థానంగా హైదరాబాద్: సాయి శ్రీనివాస్

బెంగుళూరు తర్వాత అతిపెద్ద గేమింగ్ గమ్యస్థానంగా హైదరాబాద్ అవతరించిందని మొబైల్ ప్రీమియర్ లీగ్ (ఓఖఒ) సహ వ్యవస్థాపకులు, సీఈవో సాయి శ్రీనివాస్ తెలిపారు. ఇండియాజాయ్ వంటి ఈవెంట్ వాటాదారులను ఒక తాటిపైకి తీసుకువస్తుందని, ఈ రంగంలో స్థిరత్వాన్ని మరింత పెంచుతుందని అన్నారు.

మొబైల్ గేమింగ్, ఎస్‌స్పోర్ట్స్ ల్యాండ్‌స్కేప్‌ని భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విప్లవాత్మకంగా మార్చడంపై తాము దృష్టిసారించినట్లు చెప్పారు.

ఈ రంగంలో తమ అనుభవాన్ని పంచుకోవడానికి, పరిశ్రమను ముందుకు నడిపించే ఆలోచనలను లోతుగా పరిశోధించడానికి ఎదురుచూస్తున్నట్లు వివరించారు.

రెండున్నర రెట్లు పెరిగిన ఔత్సాహికులు: సునీల్ చక్రవర్తి

ఈ ఏడాది నవంబర్ 16 నుంచి 19 వరకు నిర్వహించే ఇండియాజాయ్‌లో సుమారు 50కిపైగా దేశాలకు చెందిన 500 మందికిపైగా ప్రతినిధులు,18,000 మందికిపైగా ఔత్సాహికులు పాల్గొంటున్నట్లు ప్రోగ్రామ్ డైరెక్టర్ సునీల్ చక్రవర్తి తెలిపారు. 200 ట్రాక్‌లు, 100 ప్యానెల్ చర్చలను ఇప్పటికే ధృవీకరించామన్నారు. గతం కంటే ఈ సారి రెండున్నర రెట్లు ఎక్కువగా ఔత్సాహికులు పాల్గొనబోతున్నట్లు ఆయన చెప్పారు. ఫుల్ జోష్ అండ్ జాయ్‌తో కూడిన ఈ వర్చువల్ రియాలిటీ ఈవెంట్ భౌతికంగా నిర్వహించే అంతర్జాతీయ ఈవెంట్‌కు ఏ మాత్రం తీసిపోదని అన్నారు.

హుజూరాబాద్‌లో దళితబంధు నిలిపివేతపై హైకోర్టులో పిల్

హైదరాబాద్ , అక్టోబర్ 21:హుజూరాబాద్‌లో దళితబంధు నిలిపివేతపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సామాజికవేత్త మల్లేపల్లి లక్ష్మయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేయాలని కోర్టును కోరారు.

కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వాన్ని పిటిషన్‌లో ప్రతివాదులుగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు.

మొదట పథకాన్ని హుజూరాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన విషయం తెలిసిందే.

హుజూరాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికలు పూర్తయ్యే వరకు దళితబంధు పథకం అమలును నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 18న రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున.. ఓటర్ల ప్రలోభాలకు గురికాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను సవాల్ చేస్తూ మల్లేపల్లి లక్ష్మయ్య హైకోర్టును ఆశ్రయించారు.

కవి శిఖామణికి 'శేషేంద్ర సాహితీ పురస్కారం'

ప్రముఖ కవి శిఖామణికి పురస్కారంతో సత్కరిస్తున్న ఆచార్య మాధిభూషి శ్రీధర్, కళా జనార్ధనమూర్తి, సాత్యకి తదితరులు.

రామాయణం ఒత్తి కథగా కాక ఒక రహస్య రత్న సాగరంగా దర్శించినవాడు శేషేంద్ర శర్మ అని ఆచార్య మాడభూషి శ్రీధర్ పేర్కొన్నారు . శ్రీ త్యాగరాయ గాన సభలో కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నిర్వహించిన మహాకవి శేషేంద్ర 94వ జయంతి సాహిత్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య శ్రీధర్ , శేషేంద్ర వాల్మీకి రామాయణాన్ని చిలికి మణిమయ రహస్యాలను జాతికి సమర్పించారన్నారు .

ఈ సందర్భంగా కీలకోపన్యాసం చేసిన ప్రముఖకవి శేషేంద్ర తన కవిసేన మానిఫెస్టోలో స్వప్నించిన వైజ్ఞానిక నాయకత్వం ఈ రోజు దేశానికి ఎంతో అవసరం అని అన్నారు . ఆత్మీయ అతిథి గా విచ్చేసిన మాజీ డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామ్స్ అండ్ మాజీ సర్వీస్ కమిషన్ సభ్యులు బాణాల మన్మధ రెడ్డిగారు కవిసేన మేనిఫెస్టో వంటి ఆధునిక కావ్యశాస్త్రం ప్రపంచ సాహిత్యంలోనే మరొకటి లేదని వివరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

ఆచార్య ననుమాస స్వామి అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ సభలో త్యాగరాయగాభ అధ్యక్షులు కళా జనార్ధనమూర్తి కూడా పాల్గొన్నారు. ఆచార్య మాడభూషి శ్రీధర్ కీలకోపన్యాసం చేసిన అనంతరం కవి శిఖామణికి శేషేంద్ర సాహితీ పురస్కారం, జ్ఞాపిక దుస్సాలువ, వెయ్యినూటపదహార్లతో సత్కరించారు .

వంతెన సమస్యను పరిష్కరిస్తాం : మంత్రి హరీశ్‌రావు

జమ్మికుంట చౌరస్తా, అక్టోబర్ 21:: జమ్మికుంట ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా నిర్మించిన ఫ్లైఓవర్ సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు హామీ ఇచ్చారు. గురువారం హరీశ్‌రావు మడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని తిరిగి జమ్మికుంట వైపు వస్తుండగా స్థానిక పిట్టల వాడకు చెందిన సుమారు 100 మహిళలు తన కోసం ఎదురు చూస్తుండడాన్ని గమనించిన మంత్రి తన కాన్వాయ్‌ను ఆపి సదరు మహిళలతో కాసేపు ముచ్చటించారు.

జమ్మికుంట రైల్వే వంతెన వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, ఇప్పుడు మేం రైల్వే గేటు దాటాలంటే సుమారు రెండు కిలోమీటర్లు తిరగాల్సి వస్తుందని ఎలిపారు. తమ పిల్లల చదువులు ఆగిపోయాయని మంత్రికి వివరించారు. దీంతో ఈ బ్రిడ్జి సమస్య నుంచి మీకు విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట మన్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్ రావు, మాజీ వైర్మన్ పొడేటి రామస్వామిలు ఉన్నారు.

నేపాల్‌లో భారీ వర్షాలకు 88 మంది మృతి

ఖాట్మాండు, , అక్టోబర్ 21: నేపాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా వరదలు, కొండచరియలు విరిగిపడ్డ సంఘటనల్లో మృతి చెందిన వారి సంఖ్య 88కి చేరింది. పలు ప్రాంతాల్లో మరో 11 మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. మంత్రిత్వ శాఖ విపత్తు నిర్వహణ విభాగం ప్రకటించిన వివరాల ప్రకారం.. ఆయా సంఘటనల్లో ఇప్పటి వరకు 30 మంది గల్లంతయ్యారు. తూర్పు నేపాల్‌లోని పంచతార్‌లో అత్యధికంగా 27 మరణాలు నమోదయ్యాయి.

ఇలం, దోతి జిల్లాల్లో 13 మంది మృత్యువాతపడ్డారు. కలికోట్, బైతాడి, దడెల్ధూరా, బజాంగ్, హుమ్లా, సోలుఖుంబు, ప్యూథాన్, ధన్‌కుట, మొరాంగ్, సున్సారీ, ఉదయపూర్‌తో సహా 15 ఇతర జిల్లాలో జనం వర్షాలతో మృతి చెందారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు పోటెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి.

ఇదిలా ఉండగా.. హుమ్లా జిల్లాలో చిక్కుకున్న విదేశీ పర్యాటకులను వెంటనే రక్షించాలని నేపాల్ పోలీస్, సాయుధ పోలీస్ ఫోర్స్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్, ఆర్మీని ఆ దేశ హోంమంత్రి బాలకృష్ణ ఖండ్ ఆదేశించారు. నలుగురు స్లోవేనియన్ టూరిస్టులు, ముగ్గురు గైడ్‌లతో సహా 12 మంది నేపాల్ వద్ద చిక్కుకుపోయారు. లిమిలో ట్రెక్కింగ్ పూర్తి చేసిన తర్వాత సిమికోట్ తిరిగి వెళ్తుండగా చిక్కుకుపోయారని హుమ్లా ముఖ్య జిల్లా అధికారి గణేశ్ ఆచార్య పేర్కొన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ సిరిజనకు ప్రాణస్థాపన
జాలి విషయ మిలగూర్చి జనపదుల శైలిన్
రాశి నెరుగక తెలుగుచు
వోజోతుయుడై తెలుగుత బో

సుస్థిరాభివృద్ధికి ఇంధనం విద్యుచ్ఛక్తి మాత్రమే?!

(22 అక్టోబర్ 'ప్రపంచ శక్తి దినం' సందర్భంగా ఐరాస సస్టేనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్-2030లోని 'చవకైన స్వచ్ఛ విద్యుత్తు' అనబడే లక్ష్యపు నివేదిక-2021 ఆధారంగా)

2015లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న ఏకగ్రీవ తీర్మానం ప్రకారం '2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా సానుకూల సుస్థిరాభివృద్ధి మార్పులు' చేపట్టాలనే సదుద్దేశంతో 17 'ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030'ని నిర్ణయించారు. ఈ 17 లక్ష్యాలను '2030 ఎజెండా' అని కూడా పిలుస్తాం. పేదరికం, ఆకలి చావులు, ఆరోగ్యం, విద్య, పర్యావరణ మార్పులు, లింగ సమానత్వం - మహిళా సాధికారత, సురక్షిత నీరు, పారిశుధ్యం, శక్తి వనరులు, పట్టణీకరణ, భూతాపం, సామాజిక న్యాయం లాంటి ప్రధాన అంశాలను తీసుకొని 2030 నాటికి ప్రగతి సాధించాలని లక్ష్యంగా తీసుకున్నారు. సామాజిక న్యాయం, అసమానతలు, పేదరికం, లింగ భేదం, ఆకలి చావులు, నిరుద్యోగం లాంటివ ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. గత దశాబ్దకాలంగా విద్యారంగంలో ప్రపంచమానవాళి ఎంతో ముందడుగు వేసింది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 7వ అంశంగా 'చవకైన స్వచ్ఛ విద్యుత్తు (ఎఫర్డబుల్ క్లీన్ ఎనర్జీ)'ను ముఖ్యమైనదిగా తీసుకోబడింది. ఆధునిక వేగవంతమైన శాస్త్రసాంకేతికత డిజిటల్ యుగంలో సరసమైన, నమ్మకమైన, సుస్థిరమైన విద్యుత్తు అవిచ్ఛిన్న లభ్యత కనీస అవసరంగా మారింది. విద్యుత్తు లభ్యతతోనే వ్యాపారం, వాణిజ్యం, విద్య, వ్యవసాయం, వైద్యం, మౌళిక వనరులు, కమ్యూనికేషన్ వ్యవస్థ, హై-టెక్నాలజీ ప్రగతి సుసాధ్యం అవుతుంది. రాబోయే రేజుల్లో తరిగే శిలాజ ఇంధనాల (బొగ్గు, వంట చెరుకు, చమురు, గ్యాస్ లాంటివి) వినియోగాన్ని తగ్గిస్తేనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలుసుకొని తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక హరిత విద్యుత్తును (సౌర, పవన, అలల శక్తి లాంటివి) వాడవలసిన అగత్యం ఏర్పడుతున్నది.

ప్రపంచ పవర్ వినియోగం:

నేటికీ ప్రపంచవ్యాప్తంగా 33 శాతం జనాభాకు విద్యుత్తు సదుపాయాలు, వంట గ్యాస్ వసతులు, ఆధునిక సాంకేతిక ఫలాలు అందక పోవడం విచారకరం. కరోనా మహమ్మారితో అదిక ప్రపంచ జనాభా విద్యుత్తు వసతులను కోల్పోవడం, గ్యాస్ మరియు చమురు ధరలు పెరగడంతో పేదరికం పెరిగిపోయింది. 2010లో 83 శాతం జనాభాకు విద్యుత్తు సదుపాయం ఉండేదని, 2019 నాటికి 90 శాతం ప్రజలకు చేరువైంది. 2019 నాటికి 789 మిలియన్ల ప్రజలకు విద్యుత్తు అందక గుడ్డి దీపపు చీకట్లోనే మగ్గుతున్నారు. ప్రజారోగ్య వ్యవస్థలకు 28 శాతం మాత్రమే స్వచ్ఛమైన విద్యుత్తు సౌకర్యం అందుతున్నది. 2030 నాటికి 660 మిలియన్లకు విద్యుత్తు అందకపోవచ్చని ఐరాస అంచనా వేసింది. కోవిడ్-19 విపత్తుతో ఆఫ్రికా, ఆసియా దేశాల్లో 25 మిలియన్ల జనాభా విద్యుత్తు దూరమైంది. పేదరికం పెరగడంతో గత్యంతరం లేక విద్యుత్తు ఖర్చులు తప్పించుకునే ఆలోచనలతో పేదలు చీకటిని కౌగిలించుకోవాలనే కఠిన నిర్ణయం తీసుకున్నట్లు అర్థం చేసుకోవాలి. 2010లో 57 శాతం జనాభా వంట గ్యాస్ వాడగా, 2019లో 66 శాతం జనం వినియోగించినా, మిగిలిన 2.6 బిలియన్ జనాభా వంట గ్యాస్‌కు దూరంగానే ఉన్నారు. సత్వరమే చర్యలు తీసుకోని యెడల విద్యుత్తు సదుపాయాలు 33 శాతం ప్రజలకు అందకపోవచ్చని అంచనా.

పునరుత్పాదక శక్తి వనరులదే భవిత:

010లో పర్యావరణ హిత స్వచ్ఛ విద్యుత్తు వినియోగం 16.4 శాతం ఉండగా, 2018 నాటికి 17.1 శాతానికి పెరిగింది. ప్రస్తుతం తరగని పునరుత్పాదక హరిత స్వచ్ఛ విద్యుత్తు ఉత్పత్తికి సౌరశక్తి, పవన, అలల శక్తి రూపాలను వినియోగించడం క్రమంగా పెరగడం శుభపరిణామంగా గుర్తించాలి. పేద, మధ్య ఆదాయ దేశాల్లో నేటికీ శిలాజ ఇంధనాల వినియోగమే అధికంగా ఉండడం ప్రపంచ పర్యావరణ వ్యవస్థకు శాపంగా మారుతోంది. నేటికీ 13 శాతం జనాభా నాణ్యమైన విద్యుత్తుకు దూరంగా ఉండడం, 3 బిలియన్లు శిలాజ ఇంధనాలను వాడడంతో 60 శాతం గ్రీన్ హౌజ్ వాయువులు విడుదల కావడంతో భూతాపం పెరుగుతోంది

ఇండియాలో విద్యుత్తు సమస్య?:

ప్రపంచ దేశాల్లో అత్యధిక శక్తిని వినియోగించే దేశాల్లో చైనా, యుయస్, ఈయూ దేశాల తరువాత భారత్ 4వ స్థానంలో నిలుస్తున్నది. ప్రస్తుతం బొగ్గు కొరతతో దేశం చీకటి అంచున ఉన్నదన్న వార్త సామాన్య పౌరున్ని కలిచి వేస్తున్నది. భారతదేశంలో విద్యుత్తు సమస్య అనాదిగా వెంటాడుతున్నప్పటికీ దినదినం విద్యుత్ ఉత్పత్తి పెరగడం, 2017 నాటికి 63 శాతం జనాభాకు అందుబాటులోకి రావడం జరిగింది. శిలాజ ఇంధనాలతో పాటు అణుశక్తి, సౌరశక్తి, పవన శక్తి లాంటివి వినియోగంలో ఉన్నాయి. మన దేశంలో 80 శాతం శక్తి ఉత్పత్తి బొగ్గు, చమురు, బయోమాస్‌ల వల్లనే జరుగుతోంది. 2017 వివరాల ప్రకారం మన దేశంలో బొగ్గు 44.3 శాతం, బయోమాస్ 21.2 శాతం, చమురు 25.3 శాతం, సహజ వాయువు 5.8 శాతం, హైడ్రోఎలక్ట్రికల్ 1.4 శాతం, అణువిద్యుత్తు 1.1 శాతం, ఇతర తరగని శక్తి వనరులు 0.9 శాతం వినియోగించడం జరిగింది. గత రెండు దశాబ్దంలో 900 మిలియన్ల భారతీయులకు (25 శాతం జనాభాకు) కొత్తగా విద్యుత్తు సౌకర్యం కల్పించబడింది. ప్రస్తుతం కోవిడ్-19 వల్ల దేశంలో 5 శాతం విద్యుత్తు వినియోగం తగ్గిందని తెలుస్తున్నది. 2020లో విద్యుత్తు రంగానికి 20 శాతం నిధులు తగించబడినవి. కార్బన్ డై ఆక్సైడ్ విడుదల చేసే దేశాల్లో ఇండియా 3వ స్థానంలో ఉండడంతో దేశ ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకోవడం జరుగుతోంది. దీనికి తోడు మహానగరాల్లో పియమ్2.5 గాలి కాలుష్య కారణంగా ఒక మిలియన్ అకాల మరణాలు జరిగాయి. 2040 నాటికి భారత విద్యుత్ వినియోగం రెట్టింపు కావచ్చని అంచనా. 2030 నాటికి ప్రజల శక్తి వినియోగం 50 శాతం పెరగవచ్చని, కాని 35 శాతం మాత్రమే అందుబాటులో ఉంటుందని అంటున్నారు. గత 3 దశాబ్దాల్లో ప్రపంచ ప్రగతిలో 10 శాతం ఇండియా చూపిందని, 2040 నాటికి 20 శాతానికి పెరగవచ్చని నిపుణుల అంచనా. ఆధునిక భారత సమాజంలో బొగ్గు, చమురు, గ్యాస్ వినియోగం క్రమంగా పెరగడం పర్యావరణానికి హానికరం అని తెలుసుకోవాలి. చమురు, యల్‌పిజీ ధరలు క్రమంగా పెరిగినా వాటి వినియోగాన్ని సామాన్యుల మానలేకుండా ఉన్నారు. నేడు ప్రపంచ మానవాళి ముందు శిలాజ ఇంధనాల వినియోగంతో పర్యావరణ సంక్షోభంలో పడుతున్నారు. తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ, తరగని పునరుత్పాదక సాంప్రదాయేతర ఇంధనాల వైపు దృష్టి సారించి రాబోయే సమాజానికి పర్యావరణ హిత శక్తి వెలుగులను అపూర్వ ఆరోగ్యకర ఆస్తిగా అందిద్దాం. మన హరిత శక్తి వెలుగుల వెనుక శిలాజ ఇంధన కాలుష్య నీడలు ఉండకుండా చూసుకుందాం. ఆరోగ్యంగా ఉంటేనే సుఖసంతోష జీవితం, అన్నీ ఉండి అనారోగ్యం కమ్ముకుంటే బతుకంతా చీకటే అని తెలుసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

భారతదేశం 100 కోట్ల కోవిడ్ -19 టీకాలు సాధించిన చారిత్రాత్మక మరియు గర్వించదగిన క్షణం - అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:"ఈ రోజు శ్రీ నరేంద్ర మోదీ యొక్క దూరదృష్టి గల నాయకత్వం మరియు నిరంతర ప్రోత్సాహం కారణంగా భారతదేశం 100 కోట్ల కంటే ఎక్కువ కోవిడ్ -19 టీకాల లక్ష్యాన్ని సాధించడం ద్వారా రికార్డు సృష్టించింది. ఇది సరికొత్త భారతదేశం యొక్క అపారమైన సామర్థ్యాలను ప్రపంచాన్ని తిరిగి పరిచయం చేసింది"

"ఈ చారిత్రాత్మక విజయానికి నేను దేశాన్ని అభినందిస్తున్నాను మరియు అనేక సవాళ్లను అధిగమించి ఈ గొప్ప పనిలో సహకరించిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు ఆరోగ్య కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను మరియు ప్రతి వ్యక్తి యొక్క భద్రత మరియు ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న శ్రీ నరేంద్ర మోదీని అభినందిస్తున్నాను"

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో 100 కోట్ల మందికి పైగా కోవిడ్ -19 వ్యాక్సిన్ వేసినందుకు కేంద్ర హోం మరియు సహకారశాఖ మంత్రి శ్రీ అమిత్ షా దేశాన్ని అభినందించారు. ఇది చారిత్రాత్మక మరియు గర్వించదగిన క్షణం అని ఆయన అభివర్ణించారు.

శ్రీ అమిత్ షా తన పరుస ట్వీట్లలో "చారిత్రాత్మక మరియు గర్వించదగిన క్షణం! ఈ రోజు, శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టి గల నాయకత్వం మరియు నిరంతర ప్రోత్సాహం ద్వారా భారతదేశం 100 కోట్ల కంటే ఎక్కువ కోవిడ్ -19 టీకాల లక్ష్యాన్ని సాధించడం ద్వారా రికార్డు సృష్టించింది. ఇది న్యూ ఇండియా యొక్క అపారమైన సామర్థ్యాలను ప్రపంచం మొత్తానికి పరిచయం చేసింది.."

ఈ మైలురాయిని సాధించడంలో సహకరించిన దేశంలోని శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు ఆరోగ్య కార్యకర్తలందరికీ కేంద్ర హోం మరియు సహకార మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా నేను దేశానికి అభినందనలు తెలుపుతున్నాను మరియు అనేక సవాళ్లను అధిగమించి ఈ గొప్ప పనిలో సహకరించిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు ఆరోగ్య కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రతి వ్యక్తి యొక్క భద్రత మరియు ఆరోగ్యం పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తున్న శ్రీ నరేంద్ర మోదీని అభినందిస్తున్నాను " అని తెలిపారు.

ఈనెల 24న న్యాయ విజ్ఞాన సదస్సు

సంగారెడ్డి, అక్టోబర్ 21(నేటినిజం ప్రతినిధి):రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సూచనల మేరకు ఈనెల 24న మధ్యాహ్నం 1:00 గంటకు కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గల గోకుల్ ఫంక్షన్ హాల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. పాపిరెడ్డి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇట్టి సదస్సుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ ఉదయ్. యు. లలిత్ గారు, తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్లు న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎస్‌సీ/ ఎస్‌టీ/ ఓబీసీ/ ఈడబ్ల్యుఎస్/ పీడబ్ల్యుబీడీ వర్గాల వారి కోసం యూపీఎస్‌సీ హెల్ప్‌లైన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న శుభతరుణానికి గుర్తుగా భారతదేశం 'ఆజాది కా అమృత్ మహోత్సవం' వేడుకను జరుపుకుంటుంది. ఈ గొప్ప వేడుకలో భాగంగా విభిన్న వర్గాల వారికి సహాయంగా ఉండేలా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) ఒక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. షెడ్యూల్ కులాలకు (ఎస్‌సీ), షెడ్యూల్డ్ తెగకు (ఎస్టీ), ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీ), ఆర్థికంగా బలహీనమైన వర్గాలు (ఈడబ్ల్యుఎస్) మరియు బెంచ్‌మార్క్ వైకల్యాలు కలిగి ఉన్న వ్యక్తులకు (పీడబ్ల్యుబీడీ) కమిషన్ నిర్వహించే పరీక్షలు/ రిక్రూట్‌మెంట్‌ల కోసం దరఖాస్తు చేసేవారు/ దరఖాస్తు చేసుకోవాలని అనుకుంటున్న వారికి సహాయం చేయాలనే లక్ష్యంతో ఒక 'హెల్ప్‌లైన్' (టోల్ ఫ్రీ నంబర్ 1800118711) ను ప్రారంభించింది. ఆయా వర్గాలకు చెందిన అభ్యర్థుల సందేహాలకు స్నేహపూర్వకంగా సమాధానాలు అందించాలన్న కమిషన్ ప్రయత్నంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్‌లైన్ అన్ని పని దినాలలో (కార్యాలయ సమయంలో) పనిచేస్తుంది. పైన పేర్కొన్న కేటగిరీల అభ్యర్థులు ఏదైనా పరీక్ష/ నియామకానికి సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌ని నింపడంలో లేదా కమిషన్ పరీక్షలు/ నియామకాలకు సంబంధించిన ఏవైనా సందేహాల కోసం, ఇతరత్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నట్లయితే, సహాయం కోసం ఈ పూర్తిస్థాయి హెల్ప్‌లైన్‌లో సంప్రదించవచ్చు.

హెల్మెట్, మాస్క్ కంపల్సరీ.. లేకుంటే రూ.1000 ఫైన్

హైదరాబాద్ , అక్టోబర్ 21:సిటీ రోడ్లపై యాక్సిడెంట్లు, డెత్‌లను తగ్గించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. బైక్‌లపై వెళ్లే రైడర్‌తో పాటు వెనుకాల కూర్చొనే వారు కూడా కంపల్సరీ హెల్మెట్ పెట్టుకోవాలని ట్రాఫిక్ పోలీసులు రూల్స్ పెట్టారు. ఆ ఇద్దరూ హెల్మెట్ ధరించకుంటే.. చలాన్ జారీ చేస్తామన్నారు.అయితే.. రైడర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి కూడా పలు ప్రమాదాల్లో చనిపోయిన ఘటనలున్నాయి. దీంతో హెల్మెట్ ధరించాలనే నిబంధనను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తెలిపారు. మోటార్ వెహికల్ యాక్ట్ 1989 ప్రకారం.. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే రూ.100 జరిమానా విధిస్తున్నారు. వెనుకాల కూర్చొనే వ్యక్తి హెల్మెట్ ధరించకపోయిన రూ.100 జరిమానా విధిస్తూ చలాన్లు జారీ చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.కరోనా నెమ్మదించిన నేపథ్యంలో చాలామంది వాహనదారులు కొవిడ్ సేఫ్టీ నిబంధనలు పాటించడం లేదని పోలీసులు తెలిపారు. మాస్కులు ధరించకుండా రోడ్లమీదికి వస్తున్నట్టు చెప్పారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే కండిషన్‌తో పాటు మాస్కు కూడా మస్ట్ చేస్తూ చర్యలు తీసుకుంటామన్నారు.సీసీ కెమెరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మాస్కు ధరించని వారిని గుర్తించి ఫైన్ వేయనున్నట్టు పోలీసులు తెలిపారు. మాస్కు ధరించకుండా బైక్‌లపై ప్రయాణించే వారికి రూ.1000 ఫైన్ వేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

అభిధమ్మ దినానికి గుర్తుగా కుశీనగర్‌లోని మహాపరినిర్వాణ మందిరంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:అభిధమ్మ దినాని కి గుర్తు గా కుశీనగర్ లో మహాపరినిర్వాణ మందిరం లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భం లో ఉత్తర్ ప్రదేశ్ గవర్నర్, ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు శ్రీయుతులు జి. కిషన్ రెడ్డి, కిరెన్ రిజిజూ, జ్యోతిరాదిత్య సింధియా, శ్రీ లంక ప్రభుత్వం లో కేబినెట్ మంత్రి శ్రీ నమల్ రాజపక్స, శ్రీ లంక నుంచి విచ్చేసిన బౌద్ధ ప్రతినిధి వర్గం, ఇంకా మ్యాంమార్, వియత్ నామ్, కంబోడియా, థాయిలాండ్, లావో పిడిఆర్, భూటాన్, దక్షిణ కొరియా, శ్రీ లంక, మంగోలియా, జపాన్, సింగపూర్, నేపాల్ లకు చెందిన రాయబారులు, తదితరులు కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, మంగళప్రదమైన అశ్విన్ పూర్ణిమ సందర్భం గురించి, భగవాన్ బుద్ధుని పవిత్ర స్మృతి చిహ్నాల గురించి తెలియ జేశారు.

శ్రీ లంక ప్రతినిధి వర్గాని కి ప్రధాన మంత్రి స్వాగతం పలుకుతూ, భారతదేశాని కి, శ్రీ లంక కు మధ్య గల సంబంధాల ను గురించి గుర్తు కు తెచ్చారు. అశోక చక్రవర్తి కుమారుడు మహేంద్ర మరియు కుమార్తె సంఘమిత్రలు బౌద్ధం తాలూకు సందేశాన్ని శ్రీ లంక కు తీసుకుపోయారని ప్రధాన మంత్రి అన్నారు. ఇదే రోజున 'అర్హత్ మహింద' వెనుదిరిగి వచ్చి బుద్ధుని సందేశాన్ని శ్రీ లంక ఎంతో ఉత్సాహం తో స్వీకరించిందని తండ్రి కి తెలియజేశారని ఒక నానుడి ఉందని కూడా ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఈ కబురు బుద్ధుడి సందేశం యావత్తు ప్రపంచం కోసమని, అలాగే బుద్ధుని ధమ్మ ప్రబోధం మానవజాతి అంతటికీ సంబంధించిందన్న భావన ను పెంచిందని ప్రధాన మంత్రి అన్నారు.

భగవాన్ బుద్ధుని సందేశాన్ని వ్యాప్తి చేయడం లో ఇంటర్ నేషనల్ బుద్ధిస్ట్ కాన్ఫెడరేశన్ పోషించిన పాత్ర ను ప్రధాన మంత్రి ప్రశంసిస్తూ, ఇంటర్ నేశనల్ బుద్ధిస్ట్ కాన్ఫెడరేశన్ కు శ్రీ శక్తి సింహ డిజి గా అందించినటువంటి తోడ్పాటు ను స్మరించుకొన్నారు. శ్రీ శక్తి సింహా ఇటీవలే కాలం చేశారు.

ఈ రోజున మరొక మంగళప్రదమైనటువంటి సందర్భం కూడా - అది ఏమిటంటే, బుద్ధ భగవానుడు తుశిత స్వర్గం నుంచి భూమి కి తిరిగి వచ్చిన దినం అని ప్రధాన మంత్రి తెలిపారు. ఈ కారణం గానే సాధువులు వారి మూడు నెలల 'వర్షావాస్' ను ఈ అశ్విన్ పూర్ణిమ నాడు సమాప్తి చేసుకొంటారు.

ఈ రోజు న 'వర్షావాస్' ముగిసిన అనంతరం సంఘ్ సాధువు లకు 'చీవర్ దానాన్ని' చేసే ఒక ప్రత్యేక అధికారం నాకు దక్కింది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

బుద్ధ అనేది సార్వజనీనమని, ఎందుకంటే బుద్ధ అంతరంగం లో ఆరంభం అవుతుందని చెప్తారు అని ప్రధాన మంత్రి అన్నారు. బుద్ధ యొక్క బుద్ధత్వం అనేది అంతిమ బాధ్యత తాలూకు భావన అని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచం పర్యావరణ పరిరక్షణ ను గురించి మాట్లాడుతోంది. జల వాయు పరివర్తన పట్ల తన ఆందోళన ను వ్యక్తం చేస్తోంది. అలాంటప్పుడు వాటితో పాటే అనేకమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. అయితే, మనం బుద్ధుని సందేశాన్ని గనుక అనుసరించిన పక్షం లో 'ఎవరు చేస్తారు' అనే దానికి బదులుగా 'ఏమి చేయాలి' అనే మార్గం తనంతట తాను బయట పడుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. మానవ జాతి ఆత్మ లో బుద్ధ కొలువై ఉంటుంది. అది విభిన్న సంస్కృతుల ను, దేశాల ను కలుపుతున్నది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆయన బోధించిన దానిలో నుంచి ఈ కోణాన్ని భారతదేశం తన వృద్ధి యాత్ర లో ఒక భాగం గా చేసుకొంది అని ఆయన అన్నారు. "జ్ఞానాన్ని, గొప్ప సందేశాల ను లేదా మహనీయుల ఆలోచనల ను పరిమితం చేయడం అనే అంశాన్ని భారతదేశం ఎన్నడూ విశ్వసించలేదు. మనకు ఉన్నదానినల్లా యావత్తు మానవ జాతి తో పంచుకోవడం జరిగింది. అందువల్లే అహింస, కరుణ ల వంటి మానవీయ విలువలు భారతదేశం యొక్క హృదయం లో ఎంతో స్వాభావికం గా స్థిరపడ్డాయి" అని ప్రధాన మంత్రి అన్నారు.

బుద్ధ నేడు సైతం భారతదేశ రాజ్యాంగాని కి ప్రేరణ గా ఉన్నది. బుద్ధ తాలూకు ధమ్మ చక్రం భారతదేశ త్రివర్ణ పతాకం లో నెలవైంది. అది మనకు గతి ని ప్రసాదిస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు కు కూడా ఎవరైనా భారతదేశ పార్లమెంటు భవనాని కి వెళ్ళినప్పుడు తప్పక 'ధర్మ చక్ర ప్రవర్తనాయ' అనే మంత్రాన్ని గమనించవచ్చని ప్రధాన మంత్రి అన్నారు.

గుజరాత్ లో మరీ ముఖ్యం గా ప్రధాన మంత్రి జన్మస్థలం అయిన వడ్ నగర్ లో భగవాన్ బుద్ధుని ప్రభావం గురించి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ, బుద్ధుని ప్రభావం దేశం లోని తూర్పు ప్రాంతాల మాదిరిగానే దేశం లోని పశ్చిమ ప్రాంతాల లోను, దక్షిణ ప్రాంతాల లోను సమపాళ్ళ లో గోచరం అవుతోందని పేర్కొన్నారు. "బుద్ధుడు సరిహద్దుల కు, దిశల కు అతీతం అయినటువంటి వ్యక్తి అని, గుజరాత్ యొక్క గతం చాటి చెప్తున్నది. గుజరాత్ గడ్డ మీద పుట్టినటువంటి మహాత్మ గాంధీ బుద్ధుని సత్యం మరియు అహింస ల సందేశాని కి ఆధునిక కాలం లో ఒక పతాకదారి గా నిలచారని" శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

భగవాన్ బుద్ధ ప్రబోధించిన "అప్ప దీపో భవ" మాటల ను ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఈ మాటల కు "మీకు దీపం గా మీరు మారాల్సి ఉంది" అని అర్థం అని వివరించారు. 'ఒక వ్యక్తి స్వయం ప్రకాశాన్ని పొందుతారో అప్పుడు ఆ వ్యక్తి ప్రపంచాని కి సైతం వెలుగు ను ఇస్తారు' అని ఆయన అన్నారు.

భారతదేశం 'ఆత్మనిర్భరత' దిశ లో పయనించడానికి ప్రేరణ ఇదేనని కూడా ఆయన చెప్పారు. ప్రపంచం లో, ప్రతి దేశం యొక్క ప్రగతి లో పాలుపంచుకోవడానికి మనకు బలాన్ని ఇచ్చేది ఈ ప్రేరణే అని ఆయన అన్నారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, ఇంకా సబ్ కా ప్రయాస్' మంత్రం ద్వారా భారతదేశం భగవాన్ బుద్ధుని ప్రబోధాల ను ముందుకు తీసుకుపోతోంది అని ప్రధాన మంత్రి తెలిపారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 21:: రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాంరైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియా కాన్ఫరెన్స్ హాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హరీశ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎఫ్‌సీఐ ధాన్యాన్ని కొనకపోయిన సీఎం కేసీఆర్ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే కొనుగోలు చేసేలా ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు.

రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు ఇవ్వడం, మిషన్‌కాకతీయ, కాళేశ్వరం ద్వారా చెరువులు నింపి సాగునీరందించారని పేర్కొన్నారు.

ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు ధాన్యాన్ని తాల్లు లేకుండా 17 శాతం తేమ శాతం మించకుండా తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.

సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించండి : పెర్యాల రవీందర్‌రావు

హుజూరాబాద్, అక్టోబర్ 21:తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యువకులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని కమలాపూర్ మండల ఇంచార్జ్ డాక్టర్ పెర్యాల రవీంధర్ రావు యువతకు పిలుపునిచ్చారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో భాగంగా మండలంలోని కన్నూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా యూత్ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీకి యువత పట్టుకొమ్మలాంటి వారని, టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలను కోరాలని సూచించారు. యువత అనుకుంటే ఏదైనా సాధించగలుగుతారని, అందుకే యువత పట్టుదల, క్రమశిక్షణతో ముందు నిలిచి టీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడాలని కోరారు.

ఈ సమావేశంలో కన్నూరు గ్రామ సర్పంచ్ రామారావు, ఎంపీటీసీ వి భాస్కర్ రావు, సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, చెన్నూరు నియోజకవర్గ తోటపల్లి మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు, సింగిల్ విండో ఛైర్మన్ సాంబ గౌడ్ , కిమ్స్ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ పెర్యాల సాకేత్ రామారావు పాల్గొన్నారు

పాకిస్థాన్‌లో కొత్త వేరియంట్.. హైస్పీడ్‌లో అటాక్ అవుతుందట..

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: పాకిస్థాన్‌లో కరోనా వైరస్ కొత్త వేరియంట్ పుట్టుకొచ్చింది. ఆ స్ట్రెయిన్‌కు చెందిన కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నట్లు ఆ దేశ ఆరోగ్యశాఖ వెల్లడించింది. కొవిడ్19కు చెందిన ఎప్సిలాన్ వేరియంట్ చాలా స్పీడ్‌గా వ్యాప్తి చెందుతున్నట్లు సైంటిఫిక్ టాస్క్ ఫోర్స్ సభ్యుడు డాక్టర్ జావెద్ అక్రమ్ తెలిపారు. ఈ వేరియంట్ తొలుత కాలిఫోర్నియాలో కనిపించిందని ఆయన అన్నారు. దీన్ని కాలిఫోర్నియా స్ట్రెయిన్ లేదా ఃI.429గా పిలుస్తున్నట్లు డాక్టర్ అక్రమ్ తెలిపారు.

కాలిఫోర్నియా నుంచి ఈ వేరియంట్ యూకే, యురోపియన్ దేశాల్లో వ్యాప్తి చెందింది. ఇప్పుడు పాకిస్థాన్‌లో అదే వేరియంట్‌కు చెందిన కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నట్లు సైంటిఫిక్ టాస్క్ ఫోర్స్ చెప్పింది. ఎప్సిలాన్‌కు చెందిన అయిదు వ

ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం - కలెక్టర్ హనుమంతరావు

సంగారెడ్డి, అక్టోబర్ 21(నేటినిజం ప్రతినిధి): పకడ్బందీగా కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం హైదరాబాదు నుండి విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు,విద్యా, అనుబంధ శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల సంసద్ధతపై జిల్లాల వారీగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని ఆమె సూచించారు. పరీక్ష సమయానికి ముందుగా వచ్చిన విద్యార్థులను వచ్చినవారిని వచ్చినట్లుగా కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షకు ముందు, పరీక్ష జరిగిన తర్వాత గదులను, ఫర్నిచర్ ను విధిగా శానిటైజ్ చేయాలని సూచించారు. కలెక్టర్లు తమకు అందుబాటులో ఉన్న కేంద్రాలను తనిఖీ చేయాలని మంత్రి తెలిపారు. వ్యాక్సినేషన్ పూర్తి చేసుకున్న వారితో మాత్రమే ఎగ్జామినేషన్స్ నిర్వహించేలా చూడాలని తెలిపారు. అన్ని జాగ్రత్తలతో పరీక్షలను నిర్వహిస్తున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

జిల్లాలో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంత్రికి తెలిపారు. కోవిడ్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 16,255 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. మొత్తం 54 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 26 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,20 ప్రైవేట్ కళాశాలల్లో, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 7 ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష పత్రాల నిల్వకు 18 స్టోరేజీ పాయింట్స్ ఏర్పాటు చేశామని, 54 మంది చీఫ్ సూపర్డెంట్స్,20 మంది అదనపు చీఫ్ సూపరిండెంట్స్ 54 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్,సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ 3 టీమ్స్ ను ఏర్పాటు చేసామని, మంత్రికి వివరించారు. అనుబంధ శాఖలతో సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలు ఉన్నాయని, పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయని ,ఫర్నిచర్ పూర్తిస్థాయిలో ఉందని తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. పరీక్ష సెంటర్ల చుట్టుపక్కల గల జిరాక్స్ సెంటర్లను మూసి వేసేలా ఉత్తర్వులు జారీ చేసామని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఏఎన్ఎం శానిటైజర్, మాస్కులు ,ఫస్ట్ ఎయిడ్ కిట్, థర్మల్ స్కానర్ తో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగా చేరుకునేలా ఆయా ప్రాంతాల నుండి బస్సులను నడిపేలా ఆర్టీసీ వారికి , పరీక్ష సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేసేలా విద్యుత్ అధికారులకు సూచించామని మంత్రికి తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం..: బోయినపల్లి వినోద్‌కుమార్

హుజూరాబాద్, అక్టోబర్ 21:టీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన హుజూరాబాద్ టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తరపున ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ఓ విజన్‌తో రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కృషిచేస్తున్నారని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే హుజూరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

నిరుపేద బిడ్డ అయిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌కు ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, వాటి పరిష్కారానికి ఎనలేని కృషిచేస్తాడని వినోద్‌కుమార్ చెప్పారు. ఈ ఉప ఎన్నికలో అందరూ కారు గుర్తుపైనే ఓటేసి, గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట వీణవంక మండల ఇన్‌చార్జి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి, జడ్పీటీసి వనమాల సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలకృష్ణారావు, రైతు బంధు సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు, తదితరులున్నారు.

నవంబర్ 1 నుంచి ఏపీ పాఠశాలల్లో నూతన విద్యా విధానం

అమరావతి, అక్టోబర్ 21: వచ్చే నెల 1 వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో నూతన విద్యా విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ పాలసీలో భాగంగా ప్రాథమిక పాఠశాలల 3 నుంచి 5 తరగతులు ఉన్నత పాఠశాలలో భాగం అవుతాయి. కాగా, 1, 2 తరగతులు ఎప్పటిమాదిరిగానే పనిచేస్తాయి. 1, 2 తరగతులకు టీచర్-విద్యార్థి నిష్పత్తి 1:30 గా సెకండరీ గ్రేడ్ టీచర్లను కేటాయించనున్నారు.

ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్‌తో పాటు మిగిలిన ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల్లో నియమితులవుతారు. వీరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నియంత్రణలోకి వస్తారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో ఇలాంటి ఉన్నత పాఠశాలలు 3 నుంచి 10 వ తరగతులను నిర్వహిస్తారు. 3 నుంచి 10 తరగతుల వరకు బోధించడానికి అర్హత కలిగిన ఒకవేళ సీనియర్ ఎస్జీటీలు లేనిపక్షంలో.. అర్హత కలిగిన జూనియర్ ఎస్జీటీల సేవలను రీ డిప్లాయిమెంట్ కోసం పరిగణించనున్నారు. 3 నుంచి 10 తరగతుల వరకు పాఠశాలలు నిర్వహించేందుకు తగిన భవనాలు అందుబాటులో లేనిపక్షంలో ప్రాథమిక పాఠశాలల్లోనే తరగతులు కొనసాగించనున్నారు. ఉపాధ్యాయులను కేటాయించే బాధ్యతను జిల్లా విద్యాశాఖాధికారులు చూడనున్నట్లు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

ప్రపంచ ఆయిల్, గ్యాస్ రంగాల సిఇఒలతోను, నిపుణులతోను చర్చించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:ప్రపంచ చమురు, గ్యాస్ రంగం లోని ముఖ్య కార్యనిర్వహణ అధికారుల (సిఇఒ స్) తోను, నిపుణుల తోను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా చర్చ జరిపారు.

ప్రధాన మంత్రి వారితో వివరం గా జరిపిన చర్చల లో చమురు అన్వేషణ, లైసెన్సింగ్ విధానం; గ్యాస్ మార్కెటింగ్; కోల్ బెడ్ మీథేన్, కోల్ గ్యాసిఫికేషన్ విధానాల్లో గత ఏడు సంవత్సరాల లో చమురు, గ్యాస్ రంగం లో ప్రవేశపెట్టిన సంస్కరణల తో పాటు ఇండియన్ గ్యాస్ ఎక్స్ఛేంజి లో ఇటీవల చేసిన మార్పు కూడా ప్రస్తావన కు వచ్చింది. భారతదేశాన్ని 'చమురు, గ్యాస్ రంగం లో ఆత్మనిర్భరత కలిగింది గా తీర్చిదిద్దడం కోసం' ఇటువంటి సంస్కరణ లు కొనసాగుతాయి అని ఆయన అన్నారు.

చమురు రంగాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఇటీవల కాలం లో ఆయిల్ రంగం పై ఫోకస్ 'ఆదాయాన్ని పెంచడానికి' బదులు 'ఉత్ప?దన' ను పెంచడంపై శ్రద్ధ వహించడం జరుగుతోందన్నారు. దేశం లో ముడి చమురు నిలవ సదుపాయాల ను పెంచవలసిన అవసరం కూడా ఉందని ఆయన ప్రస్తావించారు. ఆయన ప్రసుత్త గ్యాస్ మౌలిక సదుపాయాల ను గురించి, తత్సంబంధ అవకాశాలను గురించి కూడా మాట్లాడారు. ఈ క్రమం లో గొట్టపుమార్గాలు, సిటీ గ్యాస్ పంపిణీ, ఎల్ఎన్ జి ని తిరిగి గ్యాస్ గా మార్చే టర్మినల్స్ వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

2016 నుంచి జరిగిన ఈ తరహా సమావేశాల లో అందుతున్నటువంటి సలహాలు చమురు, గ్యాస్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ల ను అర్థం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడ్డాయన్న విషయం ప్రధాన మంత్రి ప్రస్తావించారు. భారతదేశం ఉదారత, ఆశావాదం, అవకాశాలు ఉన్నటువంటి దేశం అని, భారతదేశం లో కొత్త కొత్త ఆలోచనలు, వైఖరులు, నూతన ఆవిష్కరణ లు పొంగి పొరలుతున్నాయని ఆయన అన్నారు. భారతదేశం లో చమురు ను, గ్యాస్ ను అన్వేషించడం, ఈ రంగాన్ని అభివృద్ధి పరచడం కోసం భారతదేశం తో భాగస్వాములు కావాలంటూ ఈ చర్చ లో ప్రపంచ వ్యాప్తం గా గల పరిశ్రమ ప్రముఖులు పాల్గొన్నారు. వారి లో రోజ్ నెఫ్ట్ చైర్మన్, సిఇఒ డాక్టర్ ఇగోర్ సెచిన్; సౌదీ ఆర్మకో సిఇఒ, ప్రెసిడెంట్ శ్రీ అమీన్ నాసెర్; బ్రిటిష్ పెట్రోలియం సిఇఒ శ్రీ బర్నార్డ్ లూనీ; ఐహెచ్ఎస్ మార్కిట్ వైస్ చైర్ మన్ డాక్టర్ డేనియెల్ యెర్గిన్; శ్లంబర్ జర్ లిమిటెడ్ సిఇఒ శ్రీ ఒలివియర్ లీ పేయుశ్; రిలయన్స్ ఇండస్ట్రీజ్ లిమిటెడ్ చైర్ మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముకేశ్ అంబానీ; వేదాంతా లిమిటెడ్ చైర్ మన్ శ్రీ అనిల్ అగర్వాల్ మరియు ఇతరులు ఉన్నారు.

శక్తి లభ్యత ను, శక్తి సంబంధి భద్రత ను పెంచడం లోను, అందరికీ శక్తి ని తక్కువ ధరల కు అందించడం లోను ఇటీవల ప్రభుత్వం సాధించిన విజయాలను సిఇఒ లు, నిపుణులు అందరూ ప్రశంసించారు. ముందు చూపు తో కూడిన, ఆశావహమైన లక్ష్యాల తో భారతదేశం స్వచ్ఛ శక్తి దిశ గా పరివర్తన చెందడానికి కృషి చేయడం లో ప్రధాన మంత్రి నాయకత్వాన్ని వారు ప్రశంసించారు. భారతదేశం స్వచ్ఛ శక్తి సంబంధి సాంకేతిక విజ్ఞానాన్ని త్వరిత గతి న ఆచరించడానికి ప్రాధాన్యం ఇవ్వడాన్ని వారు ప్రస్తావిస్తూ ప్రపంచ సరఫరా వ్యవస్థ కు ఆకారాన్ని ఇవ్వడం లో కీలక మైన పాత్ర ను పోషించ గలుగుతుందన్నారు. స్థిర, సమాన శక్తి దిశ లో మార్పు యొక్క అవసరాన్ని గురించి వారు మాట్లాడుతూ స్వచ్ఛ అభివృద్ధి ని, సుస్థిరత్వాన్ని మరింత గా ప్రోత్సహించడానికి వారు వారి వారి అభిప్రాయాల ను, సలహాల ను అందించారు.

సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ నుండి ఎస్.ఓ.ఎఫ్.ఆర్.తో అనుసంధానమైన 75 మిలియన్ అమెరికా డాలర్ల నిర్ణీత కాల వ్యవధి ఋణాన్ని పొందిన - ఆర్.ఈ.సి. లిమిటెడ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:భారతదేశం లో ఏదైనా ఎన్.బి.ఎఫ్.సి. కోసం మొదటిసారిగా, 75 మిలియన్ అమెరికా డాలర్ల మేర, ఐదు సంవత్సరాల సెక్యూర్డ్ ఓవర్నైట్ ఫైనాన్సింగ్ రేటు ("ఎస్.ఓ.ఎఫ్.ఆర్") తో అనుసంధానమైన సిండికేటెడ్, నిర్ణీత కాల వ్యవధి ఋణాన్ని, ఆర్.ఈ.సి. లిమిటెడ్, 2021 అక్టోబర్, 7వ తేదీన, విజయవంతంగా పొందింది. ఈ ఋణ ఒప్పందానికి, సుమిటోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్.ఎం.బి.సి) కు చెందిన సింగపూర్ శాఖ ను ఏకైక తప్పనిసరి లీడ్ అర్రేంజర్ మరియు బుక్ రన్నర్ గా నియమించడం జరిగింది. ఈ రుణం తో పాటు, ఈ సౌకర్యం పై వడ్డీ రేటు వల్ల సంభవించే నష్టాన్ని తగ్గించడానికి ఆర్.ఈ.సి. సంస్థ, వడ్డీ రేటు స్వాప్ రిఫరెన్సింగ్ ఎస్.ఓ.ఎఫ్.ఆర్. సదుపాయాన్ని కూడా తీసుకుంది. భారతదేశం లోని ఏదైనా ఒక కార్పొరేట్ సంస్థ ఇటువంటి ఒప్పందాన్ని చేసుకోవడం ఇదే మొదటిసారి.

భారతీయ రిజర్వ్ బ్యాంకు నిర్దేశించిన ఈ.సి.బి. మార్గదర్శకాల ప్రకారం అనుమతించిన మౌలిక సదుపాయాల విద్యుత్ రంగ ప్రాజెక్టులకు, ఈ సౌకర్యం ద్వారా సమకూరే నిధులను వినియోగించడం జరుగుతుంది.

అమెరికా డాలర్ల నిర్ణీత కాల వ్యవధి ఋణ ఒప్పందం విజయవంతం కావడం పై, ఆర్.ఈ.సి. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంజయ్ మల్హోత్రా వ్యాఖ్యానిస్తూ, ''ఎల్.ఐ.బి.ఓ.ఆర్. త్వరలో నిలిపివేయడంతో మరియు ఎల్.ఐ.బి.ఓ.ఆర్. పరివర్తన కోసం కార్యాచరణ ప్రణాళిక లో భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన నోటిఫికేషన్ ను అనుసరించడం ద్వారా, ఈ ఎస్.ఓ.ఎఫ్.ఆర్. అనుసంధానమైన నిర్ణీత కాల వ్యవధి ఋణ సదుపాయాన్ని సమకూర్చుకోవడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. భారతదేశంలో ఏ ఎన్.బి.ఎఫ్.సి. కైనా కూడా ఇది మొదటిది. ప్రస్తుతం ఉన్న మా నిర్ణీత కాల వ్యవధి ఋణ సదుపాయాలను మెరుగైన రీతిలో ఎస్.ఓ.ఎఫ్.ఆర్. కి అమెరికా డాలర్ల ఎల్.ఐ.బి.ఓ.ఆర్. పరివర్తనలో వినియోగించుకోడానికి, ఈ ప్రక్రియ నుండి పొందిన అనుభవం, ఆర్.ఈ.సి. కి అవకాశం కల్పిస్తుంది." అని పేర్కొన్నారు.

ఆర్.ఈ.సి. లిమిటెడ్ అనేది నవరత్న ఎం.బి.ఎఫ్.సి. ఇది భారతదేశం అంతటా విద్యుత్ రంగానికి అవసరమైన పెట్టుబడి తో పాటు, అభివృద్ధి పై దృష్టి పెడుతుంది. 1969 లో స్థాపించబడిన ఆర్.ఈ.సి. లిమిటెడ్ సంస్థ, సంబంధిత కార్యకలాపాలలో యాభై సంవత్సరాలు పూర్తి చేసుకుంది. రాష్ట్ర విద్యుత్ బోర్డులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర/రాష్ట్ర విద్యుత్ వినియోగ సంస్థలు, స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి దారులు, గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల తో పాటు, ప్రైవేటు రంగ విద్యుత్ వినియోగ సంస్థలకు, ఆర్.ఈ.సి. లిమిటెడ్, ఆర్థిక సహాయం అందిస్తుంది. దీని వ్యాపార కార్యకలాపాల్లో భాగంగా, విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ, ప్రాజెక్టులు, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల తో సహా, పూర్తి విద్యుత్ రంగానికి అవసరమైన వివిధ రకాల పెట్టుబడి ప్రాజెక్టులు ఉన్నాయి.

సౌర మరియు పునరుత్పాదక ఇంధనాన్ని ఉపయోగించి అందరికీ విద్యుత్‌ను అందుబాటులో ఉంచడానికి కలిసి పనిచేయాలి- విద్యుత్ మరియు ఎన్ఆర్ఈ మంత్రి ప్రపంచానికి పిలుపునిచ్చారు

న్యూఢిల్లీ, అక్టోబర్ 21:కేంద్ర విద్యుత్ మరియు కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రి మరియు అంతర్జాతీయ సౌర కూటమి అధ్యక్షుడు శ్రీ ఆర్.కె. సింగ్ అంతర్జాతీయ సౌర కూటమి నాల్గవ అసెంబ్లీకి సభ్యులు, సంతకం చేసిన దేశాలు, కాబోయే సభ్య దేశాలు, భాగస్వామి సంస్థలు మరియు ప్రత్యేక ఆహ్వానిత సంస్థలందరికీ స్వాగతం పలికారు. కొవిడ్-19 మహమ్మారి బాధితుల కోసం ఒక నిమిషం పాటు మౌనం పాటించాలని ప్రతినిధులందరినీ ఆయన అభ్యర్థించారు.

106 దేశాలు చర్చల్లో పాల్గొంటున్న ఐఎస్ఎ జనరల్ అసెంబ్లీ ప్రారంభ కార్యక్రమంలోని తన ప్రారంభ ప్రసంగంలో శ్రీ సింగ్ గత దశాబ్దం ప్రారంభమైనప్పటి నుండి పునరుత్పాదక ఇంధన స్వీకరణ గణనీయమైన ఊపందుకుందని చెప్పారు. సౌర శక్తి ప్రత్యేకించి ఆఫ్-గ్రిడ్ సొల్యూషన్స్‌కు దాని సరసమైన మరియు అనుకూలత కారణంగా స్థిరమైన ఇంధన శక్తికి సార్వత్రిక అందుబాటును సాధించడానికి ఇప్పుడు అత్యంత ఆచరణీయమైన ఎంపిక. మన ఇంధన రంగాలను వేగంగా డీ-కార్బనైజ్ చేయడానికి ఇది అత్యంత ఆచరణీయమైన ఎంపిక. గత కొన్నేళ్లుగా సౌరశక్తి రంగంలో భారత్ వేగంగా అడుగులు వేసింది మరియు వేగవంతమైన సామర్థ్యంతో పాటు అదనపు మరియు సరసమైన సౌరశక్తికి భారతదేశం యొక్క నిబద్ధతకు నిదర్శనం. 2030 నాటికి 450 జిడబ్లూ ఆర్ఈని చేరుకోవాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది. మన వద్ద 154 జిడబ్లూ ఇన్‌స్టాల్ చేయబడిన శిలాజ ఉత్పత్తి సామర్థ్యం ఉండగా మరో 67 జిడబ్లూ నిర్మాణంలో ఉంది. భారతదేశం యొక్క ఎన్‌డిసి కింద 40 % లక్ష్యాన్ని అధిగమించడానికి దేశం యొక్క శిలాజ రహిత ఇంధనం ఆధారిత సామర్థ్యం ట్రాక్‌లో ఉందని ఆయన తెలిపారు.

విద్యుత్ అందుబాటు సమస్యను పరిష్కరించడం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ అందుబాటులో లేని 800 మిలియన్ల మందికి ఐఎస్ఎ విద్యుత్ అందుబాటులోకి తేగలదని చెప్పారు.

అంతర్జాతీయ సమాజాన్ని ఒకచోట చేర్చేందుకు, అందరి ప్రయత్నాలను సమన్వయపరిచేందుకు, అడ్డంకులను అధిగమించడానికి పరిపూరకరమైన ప్రయోజనాలను పొందేందుకు అంతర్జాతీయ సౌర కూటమి స్థాపించబడిందని ఆయన ఎత్తి చూపారు. అందరికీ విద్యుత్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ఐఎస్ఏ ప్రాథమిక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

ప్రపంచమంతా కలిసి పనిచేయాలని మరియు సౌర మరియు పునరుత్పాదక శక్తిని ఉపయోగించి అందరికీ విద్యుత్‌ను అందుబాటులో ఉంచడానికి ఐఎస్ఏతో కలిసిరావాలని శ్రీ సింగ్ పిలుపునిచ్చారు.

అధ్యక్షుడు శ్రీ సింగ్ తమ ప్రారంభ వ్యాఖ్యలను అందించడానికి సహ అధ్యక్షుడిని ఆహ్వానించారు. తదనంతరం అధ్యక్షుడు శ్రీ సింగ్ యునైటెడ్ స్టేట్స్ క్లైమెట్ చేంజ్ ప్రత్యేక అధ్యక్ష ప్రతినిధి హెచ్.ఈ.మిస్టర్ జాన్ కెర్రీని ఐఎస్ఎ అసెంబ్లీలో తన ప్రత్యేక ప్రసంగాన్ని అందించడానికి ఆహ్వానించారు.

అంతర్జాతీయ సౌర కూటమిని సెక్రటరీ కెర్రీ ప్రశంసించారు. ప్రపంచ స్వచ్ఛమైన ఇంధన మార్పును ముందుకు తీసుకెళ్లడానికి వారి సహకారంతో భారతదేశం, ఫ్రాన్స్ మరియు ఐఎస్ఏ అసెంబ్లీ సభ్య దేశాల నాయకత్వాన్ని ప్రశంసించారు: " భారతదేశం ఐఎస్ఏకి నాయకత్వం వహించడం నిజంగా చాలా అద్భుతంగా ఉంది. భారతదేశం సన్నిహిత భాగస్వామి మరియు 2030 నాటికి 450 జిడబ్లూ పునరుత్పాదక శక్తిని చేరుకోవాలన్న భారతదేశం యొక్క లక్ష్యానికి అమెరికా గట్టి మద్దతు ఇస్తుంది. ఇది ఖచ్చితంగా చేయదగినదని మరియు పూర్తి చేయబడుతుందని మేము నమ్ముతున్నాము. 100 జిడబ్లూ పునరుత్పాదక వనరులను చేరుకోవడం ద్వారా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు భారతదేశం ఇప్పటికే ఒక ఉదాహరణగా నిలిచింది. భారతదేశం తన తక్కువ ధర సౌర వేలం ద్వారా ప్రదర్శించినది మరియు ప్రసార గ్రిడ్‌లు మరియు భారీ సౌర భాగాల కార్యక్రమం మరియు ఇతర వినూత్న విధాన సాధనాలను ప్రపంచవ్యాప్తంగా ప్రతిబింబిస్తుంది. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడంలో ఐఎస్ఏ కీలకమైనదని మరియు ప్రపంచంలోని బలమైన సూర్యకాంతితో ఆశీర్వదించబడిన సభ్య దేశాలతో సౌర వృద్ధిని వేగవంతం చేయడానికి అవకాశం ఉందని ఆయన అన్నారు.

భారతదేశం-యుఎస్ సంబంధాల గురించి ఆయన మాట్లాడుతూ సౌర విద్యుత్‌కు భారతదేశాన్ని పెట్టుబడి గమ్యంగా పేర్కొన్నారు. భారతదేశం నుండి యునైటెడ్ స్టేట్స్ వరకు సౌర విద్యుత్ను విస్తరించే ప్రముఖ దేశాలు పునరుత్పాదక మధ్యంతరతను సమతుల్యం చేయడానికి ఇంధన నిల్వ అవసరాన్ని చూస్తున్నాయి. సౌరశక్తి యొక్క పూర్తి విలువను ఉపయోగించుకోవాలంటే దేశాలు నిల్వ, గ్రిడ్ మౌలిక సదుపాయాలలో మరియు డిమాండ్ మరియు సరఫరా రెండింటిలోనూ పెట్టుబడి పెట్టాలి. మరియు ప్రస్తుతం విద్యుత్తును ఉపయోగించని ఆర్థిక వ్యవస్థలోని భాగాలతో సౌరశక్తిని అనుసంధానించడానికి, దేశాలు తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలలో పెట్టుబడులు పెట్టాలి మరియు సౌరశక్తిని ఉపయోగించి ఉత్పత్తి చేయగల హైడ్రోజన్ వంటి శుభ్రమైన ఇంధనాలను ఉపయోగించాలి అని చెప్పారు.

యూరోపియన్ గ్రీన్ డీల్ కోసం యూరోపియన్ కమిషన్ ఎగ్జిక్యూటివ్-వైస్ ప్రెసిడెంట్, మిస్టర్ ఫ్రాన్స్ టిమ్మర్‌మన్స్ ఐఎస్ఏ అసెంబ్లీ ప్రారంభ సమావేశంలో పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమానికి యూరోపియన్ యూనియన్ మద్దతును ధృవీకరించారు. ఈయూ, ఈయూ సభ్య దేశాలు, మరియు ఈయూ అకాడెమిక్, బిజినెస్ మరియు ఫైనాన్షియల్ కమ్యూనిటీలను అంతర్జాతీయ సోలార్ అలయన్స్‌తో మరింత బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా చేసుకుని ఈయూ నిధులతో దాదాపు 1 మిలియన్ యూరోల విలువైన ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు.

కేసీఆర్ బొమ్మే మా గెలుపు మంత్రం : మంత్రి గంగుల

కరీంనగర్, అక్టోబర్ 21:(నేటినిజం ప్రతినిధి): కేసీఆర్ బొమ్మ, టీఆర్ఎస్ జెండాతోనే హుజురాబాద్‌లో గెలువబోతున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హుజురాబాద్ 16 ,17 వ వార్డుల్లో మంత్రి గంగుల కమలాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సామాన్యులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రైతుబందు, రైతుబీమా, ఇరవై నాలుగు గంటల కరెంటు, కళ్యాణలక్ష్మి, ఆసరా ఫించన్లు, దళితబంధు ఇలా వందల సంఖ్యలో సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు.

మోటర్లకు మీటర్లు పెడుతామంటూ వ్యవసాయ నల్లచట్టాల్ని తీసుకొచ్చిన బీజేపీకి ఓటేయద్దని విజ్ఞప్తి చేసారు. బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరల్ని రోజు రోజుకు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో రాజాసింగ్, రఘునందన్ రెండు ఆర్లు గెలిపించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు మూడో ఆర్ రాజేందర్‌ను అసెంబ్లీకి పంపే అవకాశమే లేదన్నారు.

గతంలో కారు గుర్తుకే ఓటేసారని, ఈసారి అంతకంటే అత్యధిక మెజార్టీతో గెల్లు శ్రీనివాస్ యాదవ్ గెలుస్తాడన్నారు. వాడ వాడల తిరుగుతూ ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి గంగుల ప్రచారం నిర్వహించారు. ప్రజల సైతం టీఆర్ఎస్ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారు.

కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గందే రాధిక, స్థానిక కార్పొరేటర్లు సుశీల, ఉజ్మ-ఇమ్రాన్, స్థానిక నాయకులు జమీలుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పరువు, ప్రతిష్టలను దిగజార్చుతున్నారు : సీఎం జగన్

అమరావతి, అక్టోబర్ 21: ఆంధ్రప్రదేశ్ పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరులైన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని జరుగుతున్న పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అంటే కాన్స్టిట్యూషనల్ హెడ్ అని, అలాంటి ముఖ్యమంత్రిని, వాళ్ల తల్లినుద్దేశించి మాట్లాడుతున్న మాటలు, బూతులు తిట్టడాన్ని కూడా ఈ రోజు చూస్తున్నామన్నారు. ఇలా తిట్టడం సరైందేనా? ఇలా తిట్టినందుకు సీఎంను అభిమానించేవాళ్లెవరైనా తిరగబడాలి.. వాళ్లు రెచ్చిపోవాలి.. రాష్ట్రంలో భావోద్వేగాలు పెరగాలి.. దాంతో గొడవలు సృష్టించాలని ఆరాటపడడం.. ఇలాంటి దారుణాలు సమంజసమేనా? అని ప్రశ్నించిన ఆయన.. వాటిపై ఆలోచన చేయాలన్నారు.

లోకల్, మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోవడంతో అధికారంలోకి

దానగుణాన్ని చాటిచెప్పిన సర్పంచ్ , టీఆర్ఎస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 21:నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉ రిడి చిన్న బాలయ్య ముద్రకోల స్వామి ఆమె నడిగొట్ల కిష్టయ్య కుటుంబాన్నిలను బుధవారం స్థానిక సర్పంచ్ ఉరిడీ రారెడ్డి టీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఇంటి పెద్దదిక్కు కోల్పోవడం బాధాకరమని అన్నారు.అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం చొప్పున గ్రామ టీఆర్ఎస్ పార్టీ తరపు నుంచి అలాగే సర్పంచ్ తన వ్యక్తిగతంగా ఒక కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేసి తన దానగుణాన్ని చాటిచెప్పారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెడికల్ రాజిరెడ్డి వంకాల రాజశేఖర్ కట్ట ఎల్లయ్య బెజగం మహేష్ అనుములా భరత్ వంకాల నరేష్ ఎరుగోక్కుల దేవయ్య గుండెల్లి రాజు ధనపల్లి రవీందర్ పార్వతి అంజయ్య ఎండి బాష్ తడెం లచ్చయ్య మడరి లచ్చయ్య చిటుకురి అశోక్ తదితరులు ఉన్నారు

శాంతిభద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పోలీసులు తమ విధులను నిర్వర్తించడం అభినందనీయం : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

-చందుర్తి మండలం లింగంపేట శివారులో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

-విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు ఘన

నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 21:నేటినిజం ప్రతినిధి): ప్రజలకు భద్రత కల్పించడం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో, అంకితభావంతో పోలీసులు విధులను నిర్వర్తించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం కలెక్టర్ చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామ శివారులో గల పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ శ్రేయస్సు కోసం, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అసువులు బాసిన పోలీసు అమరవీరులకు జిల్లా ఎస్పీ బి.కె. రాహుల్ హెగ్డే తో కలిసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనం ప్రస్తుతం ప్రశాంతంగా జీవితాన్ని గడుపుతున్నామంటే దానికి చాలా మంది పోలీసుల ప్రాణ త్యాగమే కారణమని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడం కోసం పోలీసులు ఎన్నో సమస్యలను, సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించడం అభినందనీయం అని పేర్కొన్నారు. కోవిడ్ కారణంగా ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ లో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ముందుకు వచ్చి పోలీసులు తమ సేవలను అందించారని గుర్తు చేశారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో అసువులు బాసిన వారి త్యాగం వెలకట్టలేనిదని ఆయన అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీస్ శాఖ శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్నివినియోగించుకుంటూ, సమాజహితానికి, మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ. పోలీసులు ప్రజల కోసం, ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను కోల్పోవడం బాధాకరమన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 8 మందికి పైగా పౌరులు అసువులు బాసారని అన్నారు. వారి త్యాగఫలం వల్లే గత 20 సంవత్సరాల కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో మన పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషికి దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా గుర్తింపు వచ్చిందని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో పోలీసులు తమ విధులను సక్రమంగా మరింత అంకితభావంతో, కర్తవ్యంతో నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేస్తూ సామాన్య ప్రజలకు న్యాయం అందించే విధంగా పనిచేసినప్పుడే అమరవీరులకు నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు చేస్తున్న అత్యున్నత త్యాగాలను సమాజం గుర్తుంచుకొనే విధంగా జిల్లాలో ఈ అక్టోబర్ 21 నుండి 31 వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు, కొవ్వొత్తి ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ ల చేతులమీదుగాఅమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు చంద్రశేఖర్,చంద్రకాంత్, సి.ఐ లు శ్రీలత, మొగిలి, బన్సీలాల్, నవీన్ కుమార్,సర్వర్,అనిల్ కుమార్, ఆర్.ఐ అడ్మిన్ కుమారస్వామి,రజినీ కాంత్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ప్రతిష్టాపన



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 21:నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామం లో పెద్దమ్మ దుర్గమ్మల అమ్మవార్ల ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది .

ఈ కార్యక్రమంలో సీనియర్ టీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ,ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామిగౌడ్ సర్పంచ్ ఉరిడి రారెడ్డి , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెడికల్ రాజిరెడ్డి,కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు పిల్లి కనకయ్య , తదితరులు పాల్గొన్నారు .

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 21:నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండల హన్మాజీపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన నల్ల లచ్చవ్వ కుటుంబాన్ని గురువారం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డిపరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మనోహర్ రెడ్డి వెంట నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ లచ్చిరెడ్డి పర్శరాములు తదితరులు ఉన్నారు.

బోయలు, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి : ప్రధానికి చంద్రబాబు విజ్ఞప్తి

అమరావతి, అక్టోబర్ 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి / బోయ సామాజికవర్గాన్ని షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) జాబితాలో చేర్చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ప్రధానికి చంద్రబాబు లేఖ రాసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా ఏపీలోని వాల్మీకులు / బోయలను ఎస్టీలుగా గుర్తించాలని ఆ లేఖలో కోరారు.

వాల్మీకులు, బోయల డిమాండ్‌కు సంబంధించి కేంద్రం వద్ద చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాల్సిన అవసరాన్ని చంద్రబాబు నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ రెండు వర్గాలు కడు పేదరికంలో మగ్గుతున్నాయని చెప్పారు. ఈ సంఘాలు సాంప్రదాయకంగా వేట, అటవీ ఉత్పత్తుల సేకరణ ద్వారా జీవనోపాధిని వెతుక్కుంటున్నాయని పేర్కొన్నారు. అనంతరామ కమిషన్, అనేక ఇతర ప్యానెళ్లు అనుకూలమైన సిఫార్సులు చేసినప్పటికీ వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చలేదని చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు.

మల్లీ మొదలైన శ్రీశైలం గిరిప్రదక్షిణం

కర్నూలు, , అక్టోబర్ 21:: శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ గిరి ప్రదక్షిణం తిరిగి ప్రారంభమైంది. అశ్వయుజ శుద్ధి పౌర్ణమి సందర్భంగా సంప్రదాయ శ్రీశైలం గిరి ప్రదక్షిణను ఆలయ పూజారులు పునః ప్రారంభించారు. సాధారణంగా, ప్రతి పౌర్ణమి రోజున ఈ ఆచారం కొనసాగుతుంది. కొవిడ్ మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో గిరి ప్రదక్షిణంను అధికారులు నిలిపివేశారు. తిరిగి ఏడు నెలల విరామం అనంతరం ప్రారంభించడంతో పెద్ద ఎత్తున భక్తులు హాజరై గిరి ప్రదిక్షణం చేసుకున్నారు.

ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ లవన్న నేతృత్వంలో ఆలయ అధికారులు, పూజారులు దాదాపు 7 కిలోమీటర్ల ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించారు. ఈ ప్రదక్షిణ కార్యక్రమం ఆలయ మహా ద్వారం నుంచి ప్రారంభమై.. గంగాధర మండపం, అంకాలమ్మ ఆలయం, నంది మండపం, మల్లికార్జున సదన్, వీరభద్ర దేవాలయం, గోశాల, మల్లమ్మ కన్నీరు, ఔటర్ రింగ్ రోడ్ మీదుగా ప్రధాన దేవాలయానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందుగా, ఆలయ అధికారులు సంప్రదాయ లక్ష కుంకుమార్చన నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి భక్తులు ఆలయ వెబ్‌సైట్ www.srisailadevastanam.org లో ఆన్‌లైన్ మోడ్ ద్వారా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అరుసార్లు ఈటలను గెలిపిస్తే ఏం చేసిండు : ప్రభుత్వ విప్.. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

హుజూరాబాద్, అక్టోబర్ 21: హుజూరాబాద్ నియోజవర్గ ప్రజలు అరుసార్లు ఈటల రాజేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, సీఎం కేసీఆర్ రెండు సార్లు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని ప్రభుత్వ విప్, అచ్చపేట ఎమ్మె ల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తన కూతురు వివాహ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో భాగంగా బాలరాజు హాజరయ్యాడు.

ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందజేస్తున్నాడని గుర్తు చేశాడు. ఐదేండ్లు పరిపాలించమని ఈటల రాజేందర్‌కు ఓటు వేస్తే మధ్యలోనే అవినీతి అరోపణలు ఎదుర్కొని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఓట్లడుగుతున్నాడని పేర్కొన్నారు. ఉద్యమ బిడ్డ, తెలంగాణ రాష్ట్రం కోసం అనేక కేసుల్లో ఇరుక్కున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అశీర్వదించి ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని అన్నారు.

మీరంత నా కుటుంబసభ్యులే : హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

తుమ్మనపల్లి గ్రామస్థులంతా తన కుటుంబ సభ్యులని, మీ వెంటనే మా కుటుంబం ఉంటుందని ఒడితల సతీష్‌కుమార్ అన్నారు. తన కూతురు వివాహం కరోనా సమయంలో జరిగిందని, ఎవ్వరినీ అహ్వానించలేక పోయానన్నారు. కాబట్టే ఈ రోజు మీతో గడపాలని వచ్చినట్లు తెలిపారు. మన మధ్య ఎలాంటి అపోహాలు ఉండవద్దని, తాతల తండ్రుల నుంచి ఎలా కలిసి ఉన్నామో ఎప్పటికీ అలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రవానికి హాజరైన రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డిలు మహిళలకు వడ్డించారు.

ఆ రైతులకు రైతుబీమా, రైతుబంధు ఉండవు.. సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం

హైదరాబాద్ , అక్టోబర్ 21:తెలంగాణలో గంజాయి లభ్యత పెరిగినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో.. పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పటిష్టమైన వ్యూహం రూపొందించుకొని, గంజాయి, గుడుంబా, గుట్కాను సమూలంగా నిర్మూలించాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా సమీక్ష నిర్వహించిన సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ క్రమంలోనే గంజాయి సాగు చేస్తే.. రైతుల పట్టాలను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. గంజాయిపై యుద్ధం ప్రకటించాల్సిన అవసరం ఏర్పడిందన్న కేసీఆర్.. పరిస్థితి తీవ్రతరం కాకముందే అప్రమత్తం కావాలని అధికారులకు సూచించారు. గంజాయి ఉత్పత్తిని సమూలంగా నిర్మూలించడానికి తగిన ప్రణాళికను రెడీ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.గంజాయిపై సీరియస్‌గా వ్యవహరించాలన్న సీఎం కేసీఆర్.. విద్యాసంస్థల వద్ద నిఘా పెంచాలన్నారు. అలాగే పాఠ్యపుస్తకాల్లో డ్రగ్స్ ప్రమాదాలపై పాఠాలు పెట్టాలన్నారు. బోర్డర్ వద్ద చెక్ పోస్టుల సంఖ్య పెంచడం, సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అటు గంజాయిని నిరోధించడానికి డీజీ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమించి ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

ఇంటలిజెన్స్ శాఖలో కూడా ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలని చెప్పారు. గంజాయి నిర్మూలనలో ఫలితాలు సాధించిన అధికారులకు క్యాష్ రివార్డులు, ప్రత్యేక ప్రమోషన్లు, మొదలైన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పటిష్టమైన వ్యూహం రూపొందించుకొని, గంజాయి, గుడుంబాలను సమూలంగా నిర్మూలించాలని అధికారులకు సూచించారు.

ముఖ్యంగా ఆంధ్రా –ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో గంజాయి ఉత్పత్తి జరుగుతున్నదని అక్కడి నుంచి చింతూరు ? భద్రాచలం మీదుగా తెలంగాణలోకి ప్రవేశించి, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు రవాణా జరుగుతున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దీన్ని అరికట్టేందుకు ఇతర రాష్ట్రాల పోలీసు, ఎక్సైజ్ శాఖలతో సమన్వయ వ్యవస్థ అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలోకి ఎక్కువశాతం గంజాయి ఇతర రాష్ట్రాల నుంచే వస్తున్నదని ఛత్తీస్‌గఢ్ లో సైతం గంజాయి సాగు, సరఫరా జరుగుతున్నదని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇక గంజాయిని వినియోగిస్తున్న వారిలో వలస కూలీలు, యువకులు ఎక్కువగా ఉన్నారని, ఆటో డ్రైవర్లు, హమాలీలు కూడా ఉన్నట్లు వారు సీఎంకు వివరించారు.

గంజాయి నిర్మూలనపై బలంగా దృష్టి కేంద్రీకరిస్తే, అతి తక్కువ కాలంలోనే రాష్ట్రంలో దీని పీడ విరగడ చేయవచ్చని, అందుకోసం కావాల్సిన సూచనలను అధికారులు తెలియజేశారు. ఎక్సైజ్, పోలీసుశాఖలతోపాటు అటవీశాఖ చెక్ పోస్టుల్లో సైతం నిఘా పెంచాల్సిన అవసరం ఉన్నదని సమావేశంలో చర్చించారు.

పోలీసు అమరవీరులకు మంత్రి ఎర్రబెల్లి ఘన నివాళులు

హైదరాబాద్ , అక్టోబర్ 21: విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘన నివాళులు అర్పించారు. అక్టోబర్ 21, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరుల సేవలను మంత్రి స్మరించుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డిన పోలీస్ అమరుల సేవలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు.

అమరుల స్ఫూర్తితో పోలీసులు తమ విధి నిర్వహణకు పునరంకితం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అమరులైన పోలీసు కుటుంబాలను ఆదుకోవడానికి, వారి సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గుర్తు చేశారు.

టీఎస్ సీపీగెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ , అక్టోబర్ 21: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు, వాటి అనుబంధ కాలేజీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (అఖఉఇు ? 2021) ఫలితాలు గురువారం విడుదలయ్యాయి.

రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డీ రవీందర్ ఫలితాలను విడుదల చేశారు. సీపీగెట్‌లో 92.51శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు లింబాద్రి తెలిపారు. ఫలితాల కోసం http://tscpget.com/CPGET వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

ఈ ఏడాది సెప్టెంబర్ 18, 21 నుంచి 27, అక్టోబర్ 4 నుంచి 5వ తేదీల మధ్య పీజీ, పీజీ డిప్లొమా, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు ప్రవేశ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే.

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన, జేఎన్టీయూ వర్సిటీలతో పాటు వాటి అనుబంధ కాలేజీల్లో ప్రవేశాలు పొందనున్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షకు 78,312 మంది దరఖాస్తు చేసుకోగా, 68,836 మంది హాజరయ్యారు. ఇందులో 92.51 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

గట్టమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రులు కిషన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్

ములుగు, అక్టోబర్ 21:: జిల్లా పర్యాటనలో భాగంగా కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పలు ఆయాలను దర్శించారు. ముందుగా గట్టమ్మ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరిత గ్రాండ్ గట్టమ్మ హోటల్‌ను ప్రారంభించారు.

ఇక్కడ నుంచి వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయానికి చేరుకొని రుద్రేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామప్ప దేవాలయం శిల్పకళ నైపుణ్యాన్ని గైడ్ ద్వారా మంత్రులు తెలుసుకున్నారు.

అలాగే రామప్ప దేవాలయం ప్రపంచ వారసత్వ శిలాఫలకం ఆవిష్కరణ, ప్రజా మౌలిక సదుపాయాలను కేంద్ర మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. వారి వెంట టూరిజంరాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, ములుగు ఎమ్మెల్యే సీతక్క తదితరులు ఉన్నారు.

అంతర్జాల ఉత్సవాలు సందర్భంగా ప్రదర్శనలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 21:నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ శ్రీ రాజరాజేశ్వర ఒగ్గు కళా సేవా సమితి అచ్చన్నపల్లి గాజర్ల దేవరాజు సంయుక్త ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ పరిధిలోని లాలపల్లి బైపాస్ శివారులోని పెద్దమ్మ ఆలయం లో గురువారం అంతర్జాల ఒగ్గుకథ ఉత్సవం మూడవ రోజు విజయవంతగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు బృందాలు చక్కని ప్రదర్శనలు చేశారు.మిరుపాల కొమురయ్య ఒగ్గుకథ కళాబృందం,పోలె గణేష్ ఒగ్గుకథ కళాబృందం.గాజర్ల శ్రీకాంత్ బృందం. ప్రదర్శన ఇచ్చారు.కరోనా కష్ట కాలంలో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒగ్గు కళాకారులకు అంతర్జాల ప్రదర్శన ద్వారా అవకాశాలు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమ రూపకర్త భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మామిడి హరికృష్ణ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాజర్ల బుగ్గయ్య,రాష్ట్ర కార్యదర్శి ఈర్ల మహిపాల్,వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు గుంట మహేందర్, ఈర గణేష్, మిరుపాల రాజు,నంబ నర్సయ్యరమేష్,గణేష్,రాజు,ఒగ్గుకళాకారులు తదితరులు.

రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు : మంత్రి వేముల

నిజామాబాద్, అక్టోబర్ 21: ప్రభుత్వం రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నది. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రోడ్లు–భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

గురువారం జిల్లాలోని వేల్పూర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నా సొంత గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల మేలు కోసం సీఎం కేసీఆర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు వరికి మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ. 1960 సాధారణ రకానికి రూ. 1940 ఇచ్చే విధంగా గురువారం నిజామాబాద్ జిల్లాలో 467 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

మహారాష్ట్ర, కర్ణాటకలో అక్కడి రైతులు 1200 నుంచి 1300 వందల రూపాయలకు పోటీలు పడి షాపుకార్లకు ధాన్యం అమ్ముకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలును అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కానీ సీఎం కేసీఆర్ రైతులకు మద్దతు ధర ఇప్పిస్తున్నారని గుర్తు చేశారు.

అలాగే రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, సర్పంచ్ తీగల రాధ, ఎంపీపీ జమున, జెడ్పీటీసీలు భారతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.